క్లుప్తంగా

12న చలో హైదరాబాద్



కోయిల్‌కొండ: సీపీఎస్ రద్దు కోరుతూ 12న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి అన్నారు. శనివారం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ట్రెనింగ్ ఇన్‌చార్జ్ కురుమూర్తి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆర్ఆర్ఆర్'కు దుస్తుల అందజేత



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక మూడో వార్డు పరిధిలోని అప్పన్నపల్లిలో శనివారం రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) పై మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బృందానికి దాతలు మూడు పాత చీరలు, ఐదు నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ సూపర్‌వైజర్ ఉమ, ఆర్పీ శ్రీదేవి, స్థానిక మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

22న పాతబజార్ పోచమ్మ బోనాలు

జడ్చర్ల టౌన్: పాతబజార్ పోచమ్మ బోనాలు ఈనెల 22న నిర్వహించాలని నిర్ణయించినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దుర్గం రాము తెలియజేశారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. గౌరవ అధ్యక్షుడు కుమారస్వామి, సలహాదారులు పి.మురళి, కావలి నర్సింహ, కమిటీ సభ్యులు విక్కి, శ్రీను, శివనారి, సంధుల రాజు పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా అధ్యక్షుడిగా బాలచందర్ గౌడ్

స్టేషన్ మహబూబ్‌నగర్/దేవరకద్ర రూరల్: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడిగా కొకుంట్ల మండలానికి చెందిన రాజా బాలచందర్ గౌడ్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ గౌడ్ శనివారం ప్రకటించారు. సంబంధిత నియామక పత్రం అందజేశారు.


అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

మిడ్జిల్: గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని అసెంబ్లీ ముట్టడికి యూత్ కాంగ్రెస్ పిలుపు ఇవ్వడంతో మండలం నుంచి ఎవరూ వెళ్లకుండా నాయకులను ముందస్తుగా పోలీసులు శనివారం అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచారు. కాగా అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరిగౌడ్ అన్నారు. అరెస్టు అయిన వారిలో అశోక్, బంగారు, శివ, లాలు, కృష్ణ తదితరులు ఉన్నారు.
హన్వాడ: అసెంబ్లీ ముట్టడికి తరలుతున్న కాంగ్రెస్ నాయకులను శనివారం హన్వాడ పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. నాయకులు యాదవరెడ్డి, షబ్బీర్‌హుస్సేన్, కృష్ణయ్య, వెంకటయ్య ఉన్నారు.

ఇసుక టిప్పర్ సీజ్

నవాబుపేట: మండల పరిధిలోని కారూర్ శివారులో వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ పురుషోత్తం తెలిపారు. శనివారం తెల్లవారు జామున అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావటంతో చర్యలు తీసుకున్నామన్నారు. టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేశామని వివరించారు.

'కేంద్ర ప్రభుత్వానికి చెంపదెబ్బ'



హన్వాడ: రాహుల్‌గాంధీపై నమోదైన శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడం కేంద్రప్రభుత్వానికి చెంప దెబ్బలాంటిదని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం వారు మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. స్టే విధించడంపై హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు, జిల్లా ఎస్సీసెల్ మాజీ చైర్మన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించండి

దేవరకద్ర: వరదలతో దేవరకద్ర నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు చాల ఉన్నాయని వాటి మరమ్మతు కోసం ఎక్కువ నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం అసెంబ్లీలో కోరారు. అలాగే పంచాయతీ కార్మికులకు కూడా అండగా ఉండాలని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందిస్తు దేవరకద్ర ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకున్నట్లు వివరించారు. త్వరలోనే పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు.

పచ్చదనం శోభిల్లాలి



లక్ష్మీపల్లిలో మొక్కలు నాటుతున్న డీఈఓ రవీందర్

దేవరకద్ర రూరల్: పాఠశాలల్లో పచ్చదనం శోభిల్లాలి అని డీఈఓ రవీందర్ అన్నారు. శనివారం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటారు. డీఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల ప్రాంగణంతో పాటు, ఇంటి ముందు ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. సీఎంఓ బాలు యాదవ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా కౌకుంట్ల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన హరితహారం కార్యక్రమానికి ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌హక్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.
నవాబుపేట: హరితహారం కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని ఎంపీడీఓ శ్రీలత సూచించారు. శనివారం లింగంపల్లి జెడ్పీస్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఏపీఓ జ్యోతి, సర్పంచ్ పాండురంగారెడ్డి, పద్మారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అనురాధ తదితరులు ఉన్నారు.
జడ్చర్ల టౌన్: మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డులో శనివారం చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. స్వీకరించిన మొక్కలను ఇంటి వద్ద నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని మహిళలకు సూచించారు. వైస్‌చైర్‌పర్సన్ సారిక, కౌన్సిలర్ చైతన్య చౌహన్, మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.
మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: తొమ్మిదో 'హరిత హారం'లో భాగంగా శనివారం స్థానిక వెంకటేశ్వర కాలనీలోని హమ్మింగ్ బర్డ్స్ స్కూల్ ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. పాఠశాల కరస్పాండెంట్ ఎ.నవీన్‌కుమార్, ప్రిన్సిపాల్ తేజోమయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కౌకుంట్లలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి



లింగంపల్లిలో ..

పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలి



మాట్లాడుతున్న కురుమూర్తి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: పశుమిత్రల వేతనాలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కురుమూర్తి డిమాండ్ చేశారు. పశుమిత్రల యూనియన్ జిల్లా కన్వీనర్ సంధ్య అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పశుమిత్రలుగా నియమితులైన వారు గ్రామాల్లో పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారని, ఎలాంటి ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా కన్వీనర్‌గా సంధ్య, కోకన్వీనర్‌గా రాజేశ్వరిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

తిరుమలలో అఖండ హరినామ సంకీర్తన



మహబూబ్‌నగర్ రూరల్: తిరుమలలో నిత్యం నిర్వహించే అఖండ హరినామ సంకీర్తనలో జైనల్లీపూర్‌కు చెందిన శాంతిముఖ ఆంజనేయస్వామి భజన బృందం పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామి కీర్తనలు ఆలపించారు. సభ్యులు పంతులు రాజు,పెద్ద రాజు, ఎల్లాటి మన్యం, గంజి ఆంజనేయులు, సున్నాల గోవర్ధన్, బియ్యాని యాదయ్య, ఎల్లాటి నర్సిములు, తాటికొండ రాజు పాల్గొన్నారు.

ఆయిల్‌పాంతో అధిక లాభాలు

కోయిల్‌కొండ: ఆయిల్‌పాం సాగుచేయడం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని మండల రైతులు దృష్టి సారించాలని ఎంపీడీఓ జయరాములు అన్నారు. శనివారం మండలంలోని రాంపూర్‌లో ఓ రైతు పొలంలో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పాం మొక్కలను నాటించారు. ప్రభుత్వం తోటలకు సబ్సిడీ అందిస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్ఓ చంద్రశేఖర్, ఏఈఓ కొండారెడ్డి, ప్రమోద్, డివిజన్ అధికారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్‌పాం మొక్కలు నాటుతున్న అధికారులు

కళాశాలలో పుస్తకాల పంపిణీ

జడ్చర్ల టౌన్: పట్టణంలోని జీఎల్ఎం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మనసేవాసమితి ఆధ్వర్యంలో మొదటిర్యాంకుకు వంద మార్కులు అనే పుస్తకాలను పంపిణీ చేశారు. యండమూరి రచించిన పుస్తకం ద్వారా విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలని సేవాసమితి ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ సూచించారు. అధ్యాపకబృందం, సమితి సభ్యులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు

దేవరకద్ర రూరల్: రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజు సహకారంతో శనివారం లక్ష్మీపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డీఈఓ రవీందర్ చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా దాతల సహకారంతో పాఠశాలలో నిర్మించిన అదనపు గది నిర్మాణం, మౌలిక వసతులను చూసి డీఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జడ్చర్ల: మండలంలోని కుర్వగడ్డపల్లి సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరికి కాళ్లు విరిగాయని సీఐ రమేష్‌బాబు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌కు చెందిన ఆర్.కృష్ణయ్య తన ద్విచక్రవాహనంపై, హన్వాడ మండలం దర్పల్లి గ్రామానికి చెందిన సిరసనోళ్ల వెంకటయ్య, సిరసనోళ్ల నాగరాజులు మరో ద్విచక్రవాహనంపై మిడ్జిల్ మండలం రాణిపేటలో మేస్త్రి పనికి వెళ్లారు. శుక్రవారం రాత్రి పనులు ముగించుకుని ముగ్గురు తిరుగు ప్రయాణం చేస్తుండగా వెంకటయ్య అజాగ్రత్త వల్ల వారి ద్విచక్రవాహనం కుర్వగడ్డపల్లి సమీపంలో అదుపుతప్పి కిందపడ్డారు. ఘటనలో వెంకటయ్యకు, నాగరాజుకు కాళ్లు విరిగాయి. దీంతో వారిని జిల్లా ఆస్పత్రికి అనంతరం మెరుగైన చికిత్స కోసం శనివారం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కృష్ణయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పట్టణంలోని 33 కేవీ సబ్‌స్టేషన్ మేయింటనెన్స్ కారణంగా ఆదివారం పట్టణంలోని విద్యుత్‌సరఫరా బంద్ ఉంటుందని టౌన్ 3 ఏఈ భగవంతయ్య శనివారం ఓప్రకటనలో పేర్కొన్నారు. మహేశ్వరీ టాకీస్, శ్రీనివాస్‌కాలనీ, పద్మావతికాలనీ, లక్ష్మీనగర్, వెంకటేశ్వర కాలనీ, మర్లు, టీచర్స్ కాలనీ, షాషాబ్‌గుట్ట, బీకేరెడ్డికాలనీ, న్యూటౌన్, మెట్టుగడ్డ, అరబ్‌గల్లీ, మెట్టుగడ్డ నుంచి న్యూటౌన్ వరకు మేయిన్‌రోడ్డు, ప్రేమ్‌నగర్, బాయమ్మతోట, సద్దల్‌గుండు, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల దాక విద్యుత్‌సరఫరా ఉండదని వివరించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

బీసీ జనగణన చేపట్టాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: దేశంలో బీసీ గణన చేపట్టాలన్న డిమాండ్‌తో పాలమూరు యూనివర్సిటీలో బీసీ పొలిటికల్ జేఏసీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష చేపట్టారు. బీసీ మేధావుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, పులీందర్‌గౌడ్, తాయప్ప, నాగరాజ్, రజినీకాంత్ పాల్గొన్నారు.

ఆయుర్వేదంపై అవగాహన

అడ్డాకుల: మండలంలో ఆయుర్వేద వైద్యంపై వైద్యులు అవగాహన కల్పించారు. మండల వైద్యురాలు లావణ్య ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం అవసరం అన్నారు. చిన్నమునుగల్‌చేడ్, పెద్ద మునుగల్‌చేడ్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలు, చిన్నమిముగల్‌చేడ్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఆయూష్‌శాఖ ద్వారా వర్షాకాలం వైద్య శిబిరాన్ని ఆమె నిర్వహించారు. ఆయుష్ కరదీపికలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రయ్యసాగర్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.



చిన్నమునుగల్‌చేడ్‌లో కరదీపికలను పంపిణీ చేస్తున్న డాక్టర్ లావణ్య

రాష్ట్రస్థాయి పోటీలకు జడ్చర్ల అథ్లెట్లు



అథ్లెటిక్స్‌కు ఎంపికైన క్రీడాకారులతో సీఐ రమేష్‌బాబు

జడ్చర్ల టౌన్: జాతీయ జావెలిన్ దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 7న వరంగల్‌లో జరగనున్న రెండో తెలంగాణ రాష్ట్ర అంతర్‌జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు జడ్చర్ల అథ్లెట్లు ఎంపికైనట్లు కోచ్ శ్రీనివాస్ తెలిపారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోటీలు జరగనున్నట్లు వివరించారు. గత నెల 30న జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో పౌర్ణమి 400మీటర్లు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, మధుకుమార్, ప్రకాష్, జీవన్, వంశి, శివకుమార్‌లు 100మీటర్లకు ఎంపికయ్యారని వివరించారు. వారిని శనివారం ఉదయం స్టేడియంలో సీఐ రమేష్‌బాబు అభినందించారు.

రాజకీయాల్లో యువత భాగస్వామ్యం కావాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: రాజకీయాల్లో యువత భాగస్వామ్యం కావాలని తెలంగాణ స్టేట్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈమేరకు పీయూలో హాస్టల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో యూనివర్సిటీ విద్యార్థులు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ వంశీనాయక్, రాము, మారుతీ, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులకు గురిచేసే నిర్ణయాలు సరికావు

జడ్చర్ల టౌన్: అకస్మాత్తుగా బస్సులు బంద్‌చేసి నిరుపేదలు, సామాన్యులను ఇబ్బందుల పాలు చేశారని రైతురాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యం.బి. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాంచంద్రయ్య శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ఆర్టీసీ బస్సుల్లో సామాన్యులే ప్రయాణిస్తారని అలాంటి వారిని ఇబ్బంధి కలిగించేలా తీసుకున్న నిర్ణయం సరికాదని అన్నారు. నిర్ణయం ఎంతోమందికి శాపంగా మారిందన్నారు.

హజ్‌యాత్ర అదృష్టం



స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రతి ఒక్క ముస్లిం ఒక్కసారైనా హజ్‌యాత్ర చేయాలని కోరుకుంటారని, ఆ అదృష్టం కొందరికే లభిస్తుందని మౌలానా తస్లీం అన్సారీ అన్నారు. జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది హజ్‌యాత్ర పూర్తిచేసుకున్న జిల్లాలోని హజ్‌యాత్రికులకు శనివారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణా శిబిరాల్లో నేర్చుకున్న అంశాలు హజ్‌యాత్ర సమయంలో ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం మౌలానా ప్రత్యేక దువా చేశారు. శిబిరాలను విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా హజ్ సొసైటీ సభ్యులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జిల్లా హజ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ మహమూద్‌అలీ, మేరాజుద్దీన్, చీఫ్ ప్యాట్రన్ రవూఫ్ పాష, ఎం.ఎ.సత్తార్, రజాక్ నిజామి, ఖాజా నిజాముద్దీన్, మహ్మద్ రఫీక్, ఫయాజ్, రఫీక్ ఉర్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

జడ్చర్ల: ఒక వర్గంపై మరోవర్గం ఫిర్యాదు చేసుకొన్న పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో శనివారం చోటు చేసుకుంది. ఇంటిపైకి డీసీఎం ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించినందుకు అసభ్యకర పదజాలంతో దూషించి రాళ్లతో దాడిచేశారని ప్రసాద్, బాబురావు, మహేశ్వరితోపాటు మరో ముగ్గురిపై హఫీజాబి ఫిర్యాదు చేశారని సీఐ రమేష్‌బాబు తెలియజేశారు. అదేవిధంగా జీవాలతో డీసీఎం రోడ్డుపై నిలిపితే.. తమ ఇంటిముందు ఎందుకు నిలబెడుతున్నారంటూ తనతో పాటు భర్త, కుమారుడు మరోముగ్గురిని హఫీజాబి ఇష్టం వచ్చినట్లు తిట్టి రాళ్లతో దాడిచేసిందని మహేశ్వరి సైతం ఫిర్యాదు చేసిందని ఆయన వివరించారు. శుక్రవారం జరిగిన ఘటనపై ఇరువురి ఫిర్యాదులు స్వీకరించి కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఓటింగ్ విధానంపై అవగాహన పెంచుకోవాలి



కొంరెడ్డిపల్లిలో ఈవీఎం పనితీరు తెలుసుకుంటున్న గ్రామస్తులు

గండేడ్: ఓటింగ్ విధానంపై అవగాహన పెంచుకోవాలని, ఈవీఎంలను వినియోగించుకునే విధానం తెలుసుకోవాలని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం కొంరెడ్డిపల్లి లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. సీనియర్ నాయకులు రాజ్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



జడ్చర్ల: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి దత్తాత్రేయ డిమాండ్ చేశారు. శనివారం బాలానగర్‌లో దీక్షలో కూర్చున్న కార్మికులకు నిత్యవసర సరుకులను అందజేశారు.
నవాబుపేట: పంచాయతీ కార్మికులు తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ఆందోళన చేస్తున్న తరుణంలో గ్రామంలో చెత్త పేరుకుపోయి దుర్గంధం రావటంతో సమస్య తీవ్రంగా మారింది. దీంతో శనివారం మండల కేంద్రంలో సర్పంచ్ గోపాల్‌గౌడ్, పంచాయతీ సభ్యుడు నర్సింహులు, కొండాపూర్‌లో సర్పంచ్ భర్త యాదయ్య ట్రాక్టర్‌లలో చెత్తను తరలించారు.



తల్లిపాలే ఆరోగ్యకరం



కోడ్గల్‌లో తల్లిపాల వారోత్సవాలు

మహబూబ్‌నగర్ రూరల్: తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తప్పకుండా పట్టించాలని సీడీపీఓ కె.రాజేశ్వరి అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని వివరించారు. శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎదిర హౌజింగ్ బోర్డు కాలనీలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కౌన్సిలర్ కె.వనజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద, ఎఎన్ఎం రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని వీరన్నపేట సెక్టార్ పరిధిలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ అంజయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అలివేలు, అంగన్‌వాడీ టీచర్ విజయ తదితరులు పాల్గొన్నారు.
జడ్చర్ల టౌన్: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణాజ్యోతి ఆధ్వర్యంలో శనివారం కోడ్గల్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు మాధవి, జయమ్మ, సునిత, పారిజత, మేఘమాలలు పాల్గొన్నారు. శ్రీనివాసపల్లితండాలో సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడీ టీచర్ బుజ్జి పాల్గొన్నారు.
మహమ్మదాబాద్: తల్లిపాలే బిడ్డకు అమృతధారలని తప్పకుండా తాగించాలని చిన్నాయపల్లి సర్పంచ్ మధులత తెలిపారు. గ్రామంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. కార్యదర్శి అంజి, హెచ్ఎం నాగరాజు, ఏఎన్ఎం కవిత, మంగమ్మ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.
కోయిల్‌కొండ: తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని కేశ్వాపూర్ సర్పంచ్ మొగులయ్య అన్నారు. శనివారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జగదీశ్వరీ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.
గండేడ్: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక ఆధ్వర్యంలో పంచలింగాల్ తండాలో కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రాజు, హెచ్ఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నాయపల్లిలో..



హౌసింగ్ బోర్డుకాలనీలో



పంచలింగాల్ తండాలో..

స్నేహితుడికి చేయూత



నవాబుపేట: ఆపదలో ఉన్నపుడు ఏం జరిగింది బాగున్నావా అంటూ అడగడమే కాదు ఆదుకుంటామంటూ ముందుకు వచ్చారు. ఆ మిత్రులు. ఘటన వివరాలు ఇలా.. మండల పరిధిలోని కారూర్ గ్రామానికి చెందిన నర్సింహులు గత వారం మైసమ్మ అడవి ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనలో గాయాలతో పాటు అతడి కాలు కూడా పూర్తిగా విరిగిపోయింది. దీంతో తప్పనిసరి పరిస్థితిలో వైద్యులు సర్జరీ చేశారు. ఈ నేపథ్యంలో అతడిని ఆర్థికంగా ఆదుకొనేందుకు తోటిమిత్రులు ముందుకువచ్చారు. ఇప్పటూర్ జెడ్పీ పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో నర్సింహులుతో కలిసి పదోతరగతి చదువుకున్న వారు చేయూత నివ్వాలని నిర్ణయించారు. అందరూ కలిసి డబ్బులు పోగేశారు. వెంటనే నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి బాధితుడికి రూ. 53 వేలు నగదు అందించారు. అంతేకాదు అండగా ఉంటామని అధైర్యపడవద్దని భరోసానిచ్చారు. మిత్రబృందం చేయూత, ఆత్మీయ పలకరింపుతో బాధితుడు కన్నీటిబాష్పాలు రాల్చాడు.